
ఏపి, తెలంగాణలో
సాక్షిశ్రీ తెలుగు దినపత్రిక
కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గం, మండలాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
9848914357

సాక్షిశ్రీ
ప్రజాగళం
తెలుగు దినపత్రిక



సంపుటి: 06 సంచిక: 05 గురువారం 25-04-2024, ఎడిటర్: పెద్దబోయిన రవీందర్ యాదవ్, భూక్య సరోజ, పేజీలు: 5 వెల:రూ.2.50

# సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం సీఎం రేవంత్



సికింద్రాబాద్, సాక్షి శ్రీ న్యూస్:- సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు .ఎంపీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని కేంద్రంలోనూ తమ ప్రభుత్వం రాబోతుందని సీఎం చెప్పారు. సికింద్రాబాద్లో నిర్వహించిన పార్లమెంట్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంజన్ కుమార్ యాదవ్ సికింద్రాబాద్ లో మూడు రంగుల జెండా ఎగరవేశారు. అప్పుడు కేంద్రంలో సోనియమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మళ్లీ 20 ఏళ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేయడానికి దానం నాగేందర్ మూడు రంగుల జెండా ఎగరవేయబోతున్నారు తెలిపారు. దానం గెలిచి కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత నిర్వహించబోతున్నారు. బిజెపి నాయకులు గెలిచి కేంద్ర మంత్రులు అయినప్పటికీ హైదరాబాద్ కు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు జంట నగరాల్లో మెట్రో రైలు రావడానికి కాంగ్రెస్ కారణమన్నారు బిజెపి అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ కెసిఆర్ ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టే అని తెలిపారు. అతని పరువు తీయడానికి సికింద్రాబాద్ అభ్యర్థిగా నిలబెట్టారని చెప్పారు సికింద్రాబాద్ టికెట్ను బిజెపికి తాకట్టు పెట్టారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం చేసే బాధ్యత తమదన్నారు నగరానికి కృష్ణ గోదావరి జలాలు తెచ్చింది ఎవరో చర్చ పెడదాం ఎందుకు కేటీఆర్ సిద్దమా బిజెపికి ఓటు వేస్తే మూసిలో వేసినట్లే హైదరాబాదును అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ దే అని తెలిపారు మత చిచ్చుపెట్టే ఎన్నికల్లో నెగ్గాలని బిజెపి చూస్తుందని రేవంత్ రెడ్డి విమర్శించారు.

## ఇంటర్ ఫలితాలలో బాలికలదే పై చేయి




హుజురాబాద్, సాక్షి శ్రీ న్యూస్:- తెలంగాణలో ఇంటర్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం విడుదల చేశారు .మొత్తం 9.81 లక్షల మంది ఈ పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు ప్రథమ సంవత్సరం 60. 01 శాతం ద్వితీయ సంవత్సరంలో 64.19 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఫస్ట్ ఇయర్ లో 2. 87 లక్షల మంది సెకండ్ ఇయర్ లో 3. 22 లక్షల మంది విద్యార్థులు పాసయ్యారు. ఫలితాల్లో బాలికలు పై చేయి సాధించారు. ఫస్ట్ ఇయర్ లో 68.35 శాతం బాలికలు 51.5 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ లో 72.53 శాతం బాలికలు 56.1 శాతం బాలురు పాసయ్యారు మొదటి సంవత్సరం ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం లో ప్రథమ స్థానంలో మేడ్చల్ ద్వితీయ స్థానంలో నిలిచాయి .సెకండ్ ఇయర్ లో ములుగు 81%తో మొదటి స్థానంలో మేడ్చల్ ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి. బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి అధికారిక వెబ్ సైట్ లో షీట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

## తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటన ఖరారు



హైదరాబాద్, సాక్షి శ్రీ న్యూస్:- పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు ఈనెల 30 మే 3, 4 తేదీల్లో ఆయన పర్యటించనున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి .30వ తేదీన ఆందోల్ ఏర్పాటు చేసే సభకు ప్రధాని హాజరు కానున్నారు .మే 3 తేదీన వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే సభలో పాల్గొంటారు. అదే రోజు భువనగిరి నల్గొండ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటుచేసి సభలకు హాజరు కానున్నారు.మే 4న నారాయణపేట వికారాబాద్ జిల్లాలో నిర్వహించే సభలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు.

## ప్రమాదవశాత్తు పేలిన తుపాకీ:... సిఆర్‌పిఎఫ్ చెందిన అసిస్టెంట్ కమాండెంట్ శేషగిరి మృతి



భద్రాచలం/ చర్ల, సాక్షి శ్రీ న్యూస్:- ప్రమాదవశాత్తు తుపాకి పేలడంతో సి ఆర్ పి ఎఫ్ కు చెందిన అసిస్టెంట్ కమాండెంట్ శేషగిరిరావు మృతి చెందారు. ఈ ఘటన భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కూసుగుప్పంలోని 81వ బెటాలియన్ లో చోటు చేసుకుంది. అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న క్రమంలో శేషగిరిరావు తిరిగి వస్తున్నప్పుడు కింద పడిపోయారు. ఈ క్రమంలో ఆయన వద్ద ఉన్న ఏకే 47 తుపాకీ పేలి చాతి కింద భాగంలో తూటా దిగింది. అపస్మారక స్థితిలో చేరుకున్న శేషగిరిని మిగిలిన జవాన్లు బేస్ క్యాంపు వద్దకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి సుమారు 75 కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందారు. శేషగిరి ఆంధ్ర ప్రదేశ్ లోని అంతఃపురం జిల్లా వాసుగా తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు ఈనెల 30 మే 3, 4 తేదీల్లో ఆయన పర్యటించనున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి .30వ తేదీన ఆందోల్ ఏర్పాటు చేసే సభకు ప్రధాని హాజరు కానున్నారు .మే 3 తేదీన వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే సభలో పాల్గొంటారు. అదే రోజు భువనగిరి నల్గొండ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటుచేసి సభలకు హాజరు కానున్నారు.మే 4న నారాయణపేట వికారాబాద్ జిల్లాలో నిర్వహించే సభలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు.

# సేవా తత్పరుడు...సేవ కుటుంబ వ్యక్తి...

# పల్ల పోతు వాసు



- వాసు రాకతో భద్రాద్రి కొత్తకూడెం జిల్లా లో ఆర్య వైశ్య మహాసభ కు మహర్దశ.. అభివృధి...
- జిల్లాలో ఆర్య వైశ్యుల మహాసభ భవన 5 లక్షలు...
- 3 నెలలలో (90రోజులలో) భవన నిర్మాణ స్థల సేకరణ..
- జిల్లా వ్యాప్తంగా పేద ఆర్య వైశ్య ఇంటిలో అమ్మాయి పెళ్లికి 5 వెలు ఇస్తాను...
- పేద ఆర్య వైశ్య కుటుంబంలో వ్యక్తులు మరణిస్తే దిన (తిథి) కార్యక్రమాలకు 3000/-...
- ఆర్య వైశ్యుల ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో వుంటా...

ఈనెల 28వ తారీకు జరిగే, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికలలో పల్లపోతు వాసు పోటీ చేయనున్నారు. ఈ సందర్భంగా సాక్షి శ్రీ న్యూస్ వాసు మాట్లాడుతూ అధ్యక్ష పదవికి, పోటీ చేయడానికి మనకున్న సంబంధాలు, డబ్బు అనేది ఒక ముఖ్య భూమిక కాకుండా, సేవా కార్యక్రమాలను నెంచుకొని, దానిలో తృప్తి చెందాక, పోటీకి సై అన్నట్టు చెప్పారు. ఇప్పటివరకు సమాజానికే చేశాం కదా, ఆర్యవైశ్య మహాసభకు, కూడా చేయాలని తలంపుతో, మీ ముందుకు వస్తున్నాను అని చెప్పారు.

**ఖమ్మం, సాక్షి శ్రీ న్యూస్:-**





**పల్లపోతు కుటుంబం చేసిన సేవ కార్యక్రమాలు అనేకం:.**

ప్రభుత్వ పాఠశాలలో 6 ఆర్ ఓ సిస్టమ్స్, ఆర్టీసీ బస్టాండ్ లో ఒక పెద్ద వాటర్ ట్యాంక్ మరియు ఆర్ ఓ సిస్టం, పేద పిల్లల చదివే, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కూర్చునేందుకు 1500 బల్లలు ఉచితంగా, అమెరికాలో స్థిరపడిన ఎన్నారైల ద్వారా, వికలాంగులకు 75 ట్రై సైకిల్స్ పంపిణీ, ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి అమ్మవారి విగ్రహాలు ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షల ముందు, ప్రభుత్వ పాఠశాలలో జరిగే అదనపు క్లాసులకు, ఉచితంగా అల్పాహార పంపిణీ, లైన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నుండి, 4.5 ఐదు కోట్ల విలువైన, క్యాన్సర్ ఎక్విప్మెంట్, కొత్తగూడెం కు తీసుకువచ్చి, దాదాపు 600 మందికి ఉచితంగా, క్యాన్సర్ టెస్టులు జరిపించాము, ఇందులో 34 మందికి క్యాన్సర్ ఉన్నదని తెలియడంతో, వారికి ఎలాంటి ఖర్చు లేకుండా, మా క్లబ్ ద్వారా, హైదరాబాద్ బసవతారకం ఆసుపత్రిలో ఉచితంగా జబ్బు నయం చేయించాము. 16 దేవాలయాలకు లక్ష 16 వేల వితరణ, ఆర్యవైశ్య అన్నదాన సత్ర పునర్నిర్మానానికి 6 లక్షల విరాళం కొత్తగూడెం పట్టణంలో ప్రధాన దేవాలయంగా ఉన్న, పాండురంగ భజన మందిరం, జీర్ణోద్ధరణలో భాగంగా, ఆ మందిరం పునర్నిర్మాణంలో, మా సోదరుడు ముఖ్య భూమిక పోషిస్తున్నారు.

మా మిత్రమండలి సహకారంతో, ప్రతి సంవత్సరం పెద్ద బజారులో, అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం జరిపించి, వేయి మందికి అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమికి భద్రాచలం వచ్చి, తిరిగి స్వస్థలాలకు వెళ్తున్న వేలమంది భక్త జనానికి, రైల్వే స్టేషన్‌లో, రైల్వే అధికారుల సహకారంతో, అన్నసంతర్పర చేస్తున్నాము.

వాసు తండ్రి కీర్తిశేషులు పల్లపోతు కృష్ణారావు కొత్తగూడెం పట్టణంలో, ప్రధాన దేవాలయంగా ఉన్న, శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మెంబర్‌గా పనిచేసి, దేవస్థానం అభివృద్ధిలో పాల్పడ్డారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల వికలాంగులకు నిర్వహించే, సదరం క్యాంపు కు ఒక నెల, సహాయ సహకారాలు అందించారు. ప్రతి సంవత్సరం, వాసు పుట్టినరోజు పేదలకు దుస్తులు లేదా అన్నసంతర్పణ క్రమం తప్పకుండా చేస్తున్నారు. కరోనా టైంలో జీతాలు లేక, ఇబ్బంది పడుతున్న కొంతమంది మిత్రులకు,పలు ఆర్య వైశ్య కుటుంబాలను కూడా అదుకున్న సంఘటనలు ఎన్నో వున్నవి.




**ఉచితంగా సానిటైజర్లు మరియు మాస్కులు పంపిణీ చేయడం జరిగింది..**

గత రెండు దశాబ్దాలుగా, పల్ల పోతు కుటుంబాలు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, ఎవరైనా ఆర్యవైశ్య సోదర కుటుంబాలలో, మంచైనా చెడైనా, మీరు ముందుండాలని, ఎవరైనా సాయం అడిగితే(ఆర్థిక సాయం కాదు), అడిగిన వారికి ఏ ఇబ్బంది జరగకుండా, ప్రతి పని భుజాలపై వేసుకొని, సాయం చేయడంలో ముందు ఉంటాము, ఆ కృతజ్ఞత కూడా ఆయా కుటుంబాలలో, ఆయా సందర్భాలలో వారు మాకు గుర్తు చేస్తుంటారు, వాస్తవంగా అలా గుర్తు చేయడం మాకు ఇబ్బంది. ఏప్పుడు కూడా మా కుటుంబాలు చేసిన కార్యక్రమాలు, ఎప్పుడు ప్రచారం చేసుకోలేదు, ఇప్పుడు ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి సేవలు అందించాలనే సదుద్దేశంతో పోటీలకు దిగుతున్నాను, మిగతా గ్రామ పట్టణ మండల ప్రజలకు, మా సేవా కార్యక్రమాలు బహుశా తెలియకపోవచ్చుని, పైన మేము చేసిన కార్యక్రమాలు చెబుతున్నాము, వాటిని దృష్టిలో పెట్టుకొని, నన్ను గెలిపిస్తే, ఇంతకన్నా మంచి కార్యక్రమాలు ఖచ్చితంగా చేస్తానని, మాట ఇస్తూ ఓటు అడుగుతున్నాను.



# ఇంటర్ ఫలితాలలో సాహితి విద్యార్థుల ప్రభంజనం





**ఇల్లందు, సాక్షి శ్రీ న్యూస్:-** ఇంటర్ బోర్డు విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో సంచలన విజయాలతో సాహితి జూనియర్ కళాశాల మరోమారు తన సత్తా చాటుకుంది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగం లో మా కళాశాలకి చెందిన గోర్రె శ్రీజ 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి మార్కులతో పాటు ఇల్లందు పట్టణ ప్రదమ స్థానాన్ని కైవసం చేసుకుంది. పసుపులేటి. ఉదయశంకర్ 989/1000, ఏ. నాగ భవ్యశ్రీ 988/1000, భావనశ్రీ పాసీ 987/1000, బి. తనుశ్రీ 987/1000. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగం లో 1000 మార్కులకు గాను 985 మార్కులు సాదింఛి జుబేదా కౌసర్ ఇల్లందు పట్టణ ప్రదమ స్థానాన్ని కైవసం చేసుకుంది. దిశ కుమారి 984/1000, ఎం. లక్ష్మీ చరిత 966/1000, ఎండి. రూహీ ఆఫ్రీన్ 963/1000.. సుజిత 941/1000 మరియు ద్వితీయ సంవత్సరం సి ఈ సి విభాగం లో 1000 మార్కులకు గాను 961 మార్కులు సాదించి ఎండి.సనా ఇల్లందు పట్టణ ప్రదమ స్థానాన్ని కైవసం చేసుకుంది. పాయల్ రాజ్ పురోహిత్ 951/1000. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగం లో శివాని గుప్తా 467/470 మార్కులతో రాష్టస్థాయి లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఎస్. దీక్షిత 465/470 వై. సమన్విత 465/470, పి. ప్రియాంక 465/470, బృందాదేవి 465/470. అదేవిధంగా బైపిసి విబాగం లో.సాహెల 435/440 రాష్టస్థాయి లో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. మహమ్మద్ షాజీయ ఆఫ్రీన్ 429/440. సిహెచ్. హాసిని 425/440, ఆయాన పులప్పటి 424/440, ఎండి. అమీన 421/440 మరియు సిఇసి విభాగం లో సయ్యద్. ఆసియా 474/500 ఇల్లందు పట్టణ ప్రదమ స్థానం లో నిలిచింది. సాక్షి అగర్వాల్ 463/500, ఎండి. అయేషా తస్నిన్ 463/500. ఇల్లందు పట్టణములో అత్యున్నత ఫలితాలను సాధించిన విద్యార్దులను వారి తల్లిదండ్రులను కళాశాల డైరెక్టర్ లు ప్రిన్సిపల్ అభినందించారు. కళాశాల ప్రాంగణం లో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల డైరెక్టర్ ఎంసీ. నాగిరెడ్డి, మాదినేని శ్రీనివాస్, సుధాకర్, ప్రిన్సిపల్ గుజ్జర్లపూడి రాంబాబు అధ్యాపక బృందం పాల్గొన్నారు.







# నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కామేపల్లి సాక్షి శ్రీ:** కెప్టెన్ బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని జింకలబంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జర్పుల ఈర్యా–సరోజని దంపతుల కుమార్తె సంధ్య వివాహ్ వేడకకు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం హాజరై ఆశీర్వదించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,ఆరెం రవి, కిలారు కృష్ణయ్య,దమ్మలపాటి సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకటనర్సయ్య దేవండ్ల రామకృష్ణ,ఎస్ కే ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**కామేపల్లి సాక్షి శ్రీ :** మండల పరిధిలోని బర్లగూడెం గ్రామంలో RRR (రవి, రాజేందర్, రమేష్)మెమోరియల్ ప్రజంట్స్ BPL 4 ప్రీమియర్ లీగ్ మిట్ట గ్రౌండ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించి మాట్లాడారు గ్రామీణ పాత్రల్లో యువతకు క్రీడల్లో ఎంతో ప్రాముఖ్యత ఉండాలి. క్రీడలు అనేవి యువతకు మంచి ప్రాధాన్యత సంతరించుకుంది క్రీడాకారులను ప్రోత్సహిచేందుకు యువకులు ముందుకు రావాలి అని ఆయన అన్నారు ఈ క్రీడాకార్యక్రమలు నిర్వహిస్తున్న RRR కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతి రూ .35116/– , ద్వితీయ బహుమతి 15116/– అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల ఆధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,ఆరెం రవి దమ్మలపాటి సత్యనారాయణ నల్లమోతు లక్ష్మయ్య నల్లమోతు వెంకటనర్సయ్య సాంబ సాగర్ RRR యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# నూతన వధూవరులను ఆశీర్వదించిన జాటోత్ జాయ్ లూసీ

**కామేపల్లి సాక్షి శ్రీ:** మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో గద్దె మురారి నర్సయ్య రాధమ్మ దంపతుల కుమారుడు వెంకటేశ్వర్లు లావణ్య వివాహం జరగగా,ఈ వివాహ వేడుకకు ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రణతి

**కామేపల్లి సాక్షి శ్రీ:** మండలంలోని రామకృష్ణాపురం గ్రామం చెందిన వేగినాటి సూరయ్య -రాధిక దంపతుల పెద్ద కుమార్తె ప్రణీత ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో సత్తా చాటింది. ఖమ్మంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్ చదివి పరీక్షలు రాసింది. బుధవారం ఇంటర్ ఫలితాలు విడుదల కాగా 470 మార్కులకి 466 మార్కులు సాధించి సత్తా చాటింది వ్యవసాయ కుటుంబానికి చెందిన ప్రణీత ఇంటర్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



## ఇంటర్ ఫలితాలలో మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థుల విజయభేరి



### ఎస్ కే నస్రీన్ 972తో ప్రధమ ర్యాంక్

**కారేపల్లి సాక్షి శ్రీ:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో కారేపల్లిలో నిర్వహిస్తున్న మైనారిటి గురుకుల వైరా గర్ల్స్ వన్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి మండలంలో మొదటి స్థానం పొందారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బైపిసి నందు ఎస్.కె.నస్రీన్ 972/1000 ప్రథమ ర్యాంకు ఎం మేరి గ్రేస్ 942/1000 ద్వితీయ ర్యాంకు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నందు ఎస్.కె. ఆసియా 968/1000 ప్రథమ ర్యాంకు బి.లక్ష్మి ఉత్తేజిత 945/1000 ద్వితీయ ర్యాంకు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసి నందు జి. దివ్యశ్రీ 434/440 ప్రథమ ర్యాంకు ఎస్.కె.జైబున్నిస 428/140 ద్వితీయ ర్యాంకు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీ నందు ఎస్.కె షైనుష 462/470 ప్రథమ ర్యాంకు జి. కావేరి 460/470 ద్వితీయ ర్యాంకు సాధించారు అత్యుత్తమ మార్కులు కనబరిచినందుకు విద్యార్థినులను ఆ కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు ఉత్తీర్ణులైన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.











